


ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం, 29 డిసెంబర్ 2023 | 8 పేజీలు

# గ్రామాల్లో లోకల్ పాలిటిక్స్!

-సర్పంచ్ ఎన్నికలకు రెడీ అవుతున్న నాయకులు -షెడ్యూల్ రాకముందే రాజకీయ సందడి

-గ్రామ పెద్దలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు -అన్నీ పార్టీలు ఇప్పటి నుంచే బిజీబిజీ



3 లో



# ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులకే ప్రభుత్వ పథకాల ఫలాలు

-జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్



2 లో

## ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తరువాయి..2లో



సూర్య



# ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులకే ప్రభుత్వ పథకాల ఫలాలు

## జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్

**మంచిర్యాల ప్రతినిధి,28,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలం నర్సింగాపూరం, చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ వార్డులు, కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారుల ద్వారా దరఖాస్తు ఫారాలు అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు / గ్రామ సభ వద్దకు రావాలని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు అందజేయాలని, ఇట్టి పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్గా పరిగణించబడుతుందని,






దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంచనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 6గం॥ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలు ఉన్నాయని, ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించి సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దళారీ వ్యవస్థను నమ్మవద్దని, ఎవరైనా ప్రలోభాలకు గురి చేసినట్లయితే అధికారులకు సమాచారం అందించాలని, వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం?ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 365 గ్రామపంచాయతీలు, 1 పురపాలక సంఘం ఉన్నాయని, ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 335 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని సిర్పూర్ (టి) మండలంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ పోచయ్య, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో విద్యార్థులకి నోట్ బుక్‌లు పెన్నుల పంపిణీ

**కడెం,28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరియు కుర్రగూడెం లలో చిన్నారుల కి కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నోట్ బుక్ లు మరియు పెన్నులని పంపిణి చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రభుత్వ విద్యాలయల పై ప్రత్యేక దృష్టి పెడుతూ చదువుకునే పిల్లల సంఖ్య ని మరియు పాఠశాల ఉపాధ్యాయులని పెంచుతుందని విద్యార్థులు కష్టపడి చదువుల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాజీద్ ఖాన్, షేక్ రఫీక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్నాల సత్యం, మాజీ డైరెక్టర్ రహీమ్ బబ్లు, సలీం తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# రిమ్స్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసిందే..మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆయన ఉట్నూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని,సూచించినప్పటికీ మంత్రి సీతక్క జిల్లాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనగా ఆమె వెంట ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కూడా పాల్గొన్నారు. దీంతో మళ్లీ అస్వస్థకు గురైన ఆయన గురువారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చేరగా.. డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ఆయనను పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహారాష్ట్ర నాగపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ భారీ బహిరంగ సభకు బయలుదేరారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే



స్థాయి వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు తీసుకోవడం పట్ల నేటిజన్ లు ఆయనను అభినందనలు తెలుపుతున్నారు.

# గ్రామాల్లో లోకల్ పాలిటిక్స్!

## -సర్పంచ్ ఎన్నికలకు రెడీ అవుతున్న నాయకులు
## -గ్రామ పెద్దలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు
## -షెడ్యూల్ రాకముందే రాజకీయ సందడి
## -అన్నీ పార్టీలు ఇప్పటి నుంచే బిజీబిజీ

**ఆదిలాబాద్ డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్,**

సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావహులు సన్నద్ధం అవుతున్నారు. గ్రామ పెద్దలు ఓటర్లను ప్రసన్నం చేసుకు నేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే స్థానికంగా పట్టుకోసం పాకులాడుతున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఈ సారి ఎలాగైనా గెలిచేలా వ్యూహాలు రచిస్తున్నారు. ప్రజల్లో సానుభూతి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అందరినీ పలుకరిస్తూ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గ్రామ పెద్దలు, నాయ కులతో దావత్లు ఏర్పాటు చేస్తున్నారు.ఎంత ఖర్చయినా భరిస్తామని,ఎలాగైనా గెలిపించాలని వేడు కుంటున్నారు.గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు లెక్కలేసుకుంటున్నారు.ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కానేలేదు. ఎన్నికలెప్పుడు జరుగు తాయో స్పష్టత లేదు. బరిలో ఉండే అభ్య ర్థులెవరో తేలనేలేదు.ప్రచారం మొదలుపెట్టనే లేదు. కానీ జిల్లా పలు నియోజక వర్గాల్లో ఎన్నికల వాతావరణం ఊపందుకున్నది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపోమాపో ఎన్నికలు జరుగబోతు న్నాయా అనేలా పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి పార్టీలకు మద్దతు లభిస్తుంటుంది. కానీ ఎన్నికల ప్రక్రియ తెర మీదకు రాకముందే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో బరిలో ఉండే వారి మద్దతు.కోసం గ్రామంలో ముఖ్యమైన నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఆశావహులు విస్తృత సమావేశాలు జరుపుతున్నారు. ఏకగ్రీవంకోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామ పెద్దల తీర్మానాల మేరకు ఎన్నికలు జరగను న్నాయి.

### మరికొన్ని గ్రామాల్లో నువ్వా..? నేనా..?

అనే పోటీ నెలకొంది. గత ఎ న్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచేలా ప్రయ త్నాలు ముమ్మరం చేశారు. ప్రజలు సైతం సానుభూతి వ్యక్తం చేస్తూ గెలిపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఇక ప్రముఖ రాజ కీయ పార్టీల నాయకులు పోటాపోటీగా అగ్రనేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలుచేస్తున్నారు.నియోజకవర్గ నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం విశేషంగా శ్ర మించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపు తున్నారు.

### సన్నాహక సమావేశాలు..

ఎన్నికల కోసం ఆశావ హులు తమకు అనుకూలంగా మద్దతుగా నిలిచే వారిని ఓ చోట చేర్చి సన్నహక స మావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పెద్ద లు, యువకులు, యువజన సంఘాల స భ్యుల మద్దతు కూడగడుతూ తమ వైపు తిప్పుకునేందుకు సన్నాహక సమావేశాలతో మమేకమవుతున్నారు.

పెరుగుతున్న పోటీ.

### గ్రామాల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆశావహులు ఇప్పటినుంచే

తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ ,విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావ హులు ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలు స్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసు కునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడు కుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాలేదు.. రిజర్వేషన్లు కూడా ఖరారు కాలేదు.. కానీ ఇప్పటినుంచే గ్రామపంచా యతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

# ప్రజా పాలనలో భాగంగా 5 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల హామీలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5 పథకాల దరఖాస్తు స్వీకరణ ప్రారంభించడం జరిగింది, ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో వివిధ వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న 5 గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారుల నుండి దరఖాస్తు ఫారంలను వార్డుల వారీగా స్వీకరించడం జరిగింది.

# జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు స్లేట్ ఎక్సలెన్స్ విద్యార్థి ఎంపిక



**జన్నారం,డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్** జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్స లెన్స్( సీబీఎస్ఈ) పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు సుప్రీత్ రెడ్డి ఎంపికైనట్లు స్లేట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈనెల 23 24 25 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూర్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ అండర్ - 14 విభాగంలోఅత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యడని తెలిపారు. త్వరలో తమిళనాడు లో జరిగే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటున్న సుప్రీత్ రెడ్డిని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించి జన్నారం మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్లేట్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ మరియా, పి.ఈ.టి లు సంతోష్ ,నగేష్, నాగలక్ష్మి, రమేష్ మరియు ఉపాధ్యాయులు కృష్ణ, కిరణ్, రాజశేఖర్, తదితరులు అభినందించారు.

# ముధోల్‌లో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**ముధోల్,డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం 99వ సిపిఐఆవిర్భావ వేడుకలనుఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీల సంఘం అధ్యక్షులు కొండిబా మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల హక్కుల పోరాటానికి సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇంటి స్థలం

## ...స్వాగతించిన నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్

**భైంసా,డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన 6 గ్యారంటీల అమలులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 250 గజాల స్థలం కేటాయించిందన్ని నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి చేసిన ఉద్యమాల ఫలితమే నేటి



ప్రభుత్వం ఉద్యమకారుల ఆత్మ గౌరవం,సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అమరవీరుల కుటుంబాలకు,తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోలీస్ స్టేషన్ లలో కేసు నమోదయిన నాయకులకు అవకాశం ఇచ్చిందని అన్నారు.కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీలోపు ఇందిరమ్మ ఇంటి స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉద్యమకారులపై పోలీస్ కేసు ఉండి ఎఫ్ఐఆర్ వివరాలు అవసరమైతే 9440152454 నంబరుకు ఫోన్ చేసి కేసు యొక్క ఎఫ్ఐఆర్ నెంబర్ పొందవచ్చునని తెలిపారు.

## కుబీర్‌లో ఘనంగా అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభయాత్ర



కుబీర్,డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్

అయోధ్య శ్రీరాముని అక్షింతలు గురువారం కుబీర్ మండల కేంద్రానికి చేరుకున్నాయి.కుభీర్ మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా నుండి విఠలేశ్వర మందిరం వరకు పల్లకిలో శ్రీరాముని చిత్రపటంతో రామాలయ అక్షింతలను ఘనంగా ఊరేగించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు భజన సంకీర్తనతో,మహిళలు మంగళ హారతులతో శోభయాత్రను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుబీర్ గ్రామ సర్పంచ్ మీరా విజయ్ కుమార్,సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల చైర్మేన్ సాప పండరి,సర్పంచ్ మీరా విజయ్ కుమార్,కర సేవకులు దనగరి నర్సింలు,భగవాన్ సింగ్,హిందువాహిని అధ్యక్షులు నాగభూషణం,ఆర్ఎస్ఎస్ నాయకులు ఆడేపు శ్రీనివాస్,గ్రామ నాయకులు ఏశాల దత్తాత్రి,బొప్ప నాగలింగం, బోయిడి విఠల్,కందూర్ చిన్న సాయినాథ్,ఎన్నిల అనిల్,గడ్డం సంజీవ్,అయ్యప్ప స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



కడెం,డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్,

కడెం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా ఏలగడప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ మండల నాయకులు మహమ్మద్ సలీం రియాజ్ అసిఫ్ ఓర్రం రాజేశ్వర్, విడిసి. అధ్యక్షులు గంగనర్సయ్య సదుళ్ళ అష్రఫ్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అదనపు కలెక్టర్,శ్యామల దేవి

-ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల, దినోత్సవం

ఆదిలాబాద్ డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్



దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు.గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహాతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫించన్లు, ఇళ్ల మంజూరు, ఉచిత బస్సు సౌకర్యం, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని, సదరం క్యాంపును కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆత్మ విశ్వాసంతో జీవించాలని, చట్టంపై అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. చదువుకు వయసుతో సంబంధం లేదని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారాలని ఆకాంక్షించారు.జిల్లాలో 7070 మందికి దివ్యాంగుల ఫించన్లను ప్రతి నెల అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో గ్రామ, వార్డు సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగ చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులతో కలిసి అదనపు కలెక్టర్, శిక్షణ సహాయ కలెక్టర్, అధికారులు కేట్ కట్ చేశారు. అనంతరం పలువురు దివ్యాంగులను



శాలువాలు, మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మైనారిటీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్, డిఆర్డిఓ కిషన్, డిఇఓ ప్రణీత, దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అయిన ఉద్యోగులను తొలగించాలి

-ఎఓ రఫతులకు వినతి పత్రం

ఆసిఫాబాద్ ప్రతినిధి 28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్

కొమరం భీం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో రిటర్మెంట్ అయిన ఉద్యోగులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించింది దానితో అర్హత ఉన్న రెగ్యులర్ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన వారి అను సంధానం లో పనిచేసేవారు వారికి ఉద్యోగాలు ఇయ్యకుంటే రెగ్యులర్ ఉన్నవారికి ఉన్నత పదవులు వచ్చేవి రెగ్యులర్ వాళ్లు చాలా నష్టపోతున్నారు, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న రిటైర్మెంట్ ఉద్యోగులను తొలగించాలి చెపింది 50 మందిని రిటైర్మెంట్ అయిన వారిని తొలగించగా మైనార్టీ గురుకులంలో బ్లాక్ 1 బ్లాక్ 2 లో జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రిటైర్మెంట్ అయిన ప్రిన్సిపాల్ కొనసాగుతున్నారు, వారిని తొలగించి అక్కడే పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులను విధులు నిర్వహించే విధంగా ఇవలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కోరుతున్నాను ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్,జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ పాల్గొన్నారు,



## ఏఐటియుసిని భారీ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు ... వాసిరెడ్డి సీతారామయ్య

శ్రీరాంపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటియుసినీ భారీ మెజార్టీతో గెల్పించినందుకు సింగరేణి కార్మికులకు ,ఉద్యోగులకు, కార్యకర్తలకు,నాయకులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తరుపున యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికసంఘాల మధ్య విబేదాలను నిన్నటితో మర్చిపోయి ఎవరు ఏ సంఘాలలో ఉన్న కార్మికులంతా ఒకటే అని అన్నారు. హక్కుల ను కాపాడుకోవాలంటే కార్మిక సంఘాల బేధం లేకుండా ఐక్యంగా ఉండి యాజమాన్యం ప్రభుత్వాలపైన, ఒత్తిడి తీస్కారావాలి అని అన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు సాయశక్తుల ఏఐటియుసి కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ముస్కే సమ్మయ్య ,కే వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా ,నాయకులు కొట్టే కిషన్ రావు అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.మంత్రి సీతక్క

## -ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం
## -ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ




ఆదిలాబాద్డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్, పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. గురువారం జైనథ్ మండలం జామిని గ్రామంలో ప్రజా పాలన గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రజా పాలన కార్యక్రమం ప్రవేశపెట్టి అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు.నేటి నుండి జనవరి 6 వరకు పని దినాలలో ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా,చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలకు దరఖాస్తూ చేసుకోవచ్చని అన్నారు. అలాగే విద్యా, వైద్యం, రోడ్లు, సాగు, త్రాగునీరు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, తదితర సమస్యలకు సంబందించిన దరఖాస్తులను ప్రజలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో మహిళలు, బాలికలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని, 100 రోజుల్లో మిగిలిన గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు.అనంతరం దరఖాస్తు స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, దరఖాస్తులను స్వీకరించారు. అంతకుముందు గ్రామంలోని కొమురంభీం విగ్రహానికి మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కిషన్, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీఓ గజానంద్, జడ్పీటీసీ అరుంధతి, ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ పెందూర్ కాంతాబాయి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 6 గ్యారంటీల పథకాల ఫలాలు
# అర్హులందరికీ అందేలా చర్యలు

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో 6 ఆరు గ్యారెంటీల పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని




జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన 6 గ్యారంటీల ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలవారీగా పూర్తిస్థాయి చర్యలు



చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 365 గ్రామపంచాయతీలు, 1 పురపాలక సంఘం ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 335 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలిన కార్యకర్తలు

**ముధోల్:28డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**



మహారాష్ట్రలోని నాగ్ పూర్‌లో జరిగే కాంగ్రెస్ పార్టీ 139వ ఆవి ర్భావ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండలఇన్చార్జి, మాజీ ఎంపీ టీసీ గంగారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి ప్రత్యేక బస్సు లు అధిక సంఖ్యలో కార్యకర్తలు గురువారం బయలు దేరారు. ఈ ఆవిర్భావ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మం త్రులు హాజరుకానుండడంతో ఆవిర్భవ దినోత్సవాన్ని విజయ వంతం చేసేందుకు వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. బయలు దేరిన వారిలో ఎంపిటీసీ ఆత్మ స్వరూప్,నాయకులు రవి ,భో జరామ్, ముత్యం, ఖాలీద్ పటే ల్,నాని భోజన్న,దిగంబర్, కా ర్యకర్తలు తదితరులున్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ

**ముధోల్, డిసెంబర్ 28.సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఆర్డీవో కోమల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు-గర్భిణీలకు-బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చిన్నారులకు ఆటపాటల ద్వారా అక్షర జ్ఞానం కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్, ఎంపీడీవో సురేష్ బాబు, సిడిపిఓ శ్రీమతి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్, తదితరులు, పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి అదృశ్యం

**ముధోల్:28డిసెంబర్. సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని సాం ఘిక సంక్షేమ గురుకుల కళాశాల వి ద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్సై సాయి కిరణ్ గురువారం తెలిపారు. ఎస్సై తె లిపిన వివరాల ప్రకారం ఈనెల 26వ తేదీన పాఠశాలకు చెందిన ఎం. భ య్యాసాహెబ్ (15) అనే విద్యార్థి మొదటి సంవత్సరం (బైపీసీ) విద్యను అభ్యసిస్తున్నాడని, కళాశాల నుండి అదృశ్యమైనట్లు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ అమృతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ఎస్సై తెలిపారు.



## ముధోల్ లో సిపిఐ ఆవిర్భావ వేడుకలు

**ముధోల్, డిసెంబర్ 28సూర్యన్యూస్ మేజర్.**

మండల కేంద్రమైన ముధోల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల తరపున వారి హక్కుల సాధనకై సిపిఐ నిరంతరంగా పోరాడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హమాలీల సంఘం అధ్యక్షులు కోండిబా, సభ్యులు గౌతం, మసూద్, బాబు, బదర్, శివాజీ, హైమద్,తదితరులు, పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ప్రజా పాలన కార్యక్రమం

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. 13వార్డులో బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కేంద్రంలోని గంగారాం నగర్‌లో మున్సిపల్ కౌన్సిలర్ ఫోర్ లీడర్ బండి ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గురువారం 6 గ్యారంటీ పథకాలు ప్రారంభించుకోవడం జరిగిందని బెల్లంపల్లి గడ్డం వినోద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ప్రజల వద్దకే పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 3వ వార్డులో ఏర్పాటుచేసిన గ్రామసభ ప్రత్యేక కార్యక్రమంలో కౌన్సిలర్ పోలు ఉమాదేవి అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మావతి. స్పెషల్ ఆఫీసర్ ప్రభుత్వ అధికార బృందం, నాయకులువివిధ పార్టీల నాయకులు పోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విద్యార్థిని మృతి

**సోన్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బిఎస్సి నర్సింగ్ విద్యార్థిని అనారోగ్యంతో గురువారం మరణించింది. వివరాల్లోకి వెళ్తే మాదాపూర్ గ్రామానికి చెందిన పడిగెల పోశెట్టి, రాధా దంపతుల కూతురు కుమారి సంజన (21) అనే అమ్మాయి గత కొన్ని రోజుల నుండి లివర్ వ్యాధితో బాధ పడుతూ ఉంది. గత వారం రోజుల నుండి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. లివర్ కు సంబంధించిన వ్యాధి నయం కాకపోవడంతో, శుక్రవారం సంజన మరణించింది. సంజన మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సైతం దుఃఖ సాగరంలో మునిగిపోయారు. మృతి చెందిన సంజన బాన్సువాడలోని నర్సింగ్ కళాశాలలో బిఎస్సి నర్సింగ్ చదువుతుంది. మృతి చెందిన సంజన అవివాహిత కావడంతో ఆమెకు ఒక మొక్కతో పెళ్లి చేయడం తో ఆ కార్యక్రమాన్ని చూసి గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందరూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.



## ఆశ్రమఉన్నత పాఠశాలలో ప్యానల్ తనిఖీలు

**జన్నారం, డిసెంబర్28, సూర్య మేజర్ న్యూస్:**

జన్నారం మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను సి టి డబ్ల్యు టి ఎస్ హైదరాబాద్ మరియు డిటిడిఓ గంగారం ఆదేశాల మేరకు ప్యానల్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని భౌతిక, మానవ వనరులను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి రావు, అనసూయ, పాఠశాల సిబ్బంది మరియు ప్యానల్ టీమ్ లీడర్ సత్యనారాయణ, శ్యామ్ రావు, మహేశ్వర రెడ్డి, కొద్దు, రాజ్యలక్ష్మి, సత్యప్రియ, ధనలక్ష్మి, మంజుల, పద్మజ, సునీత పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మంచిర్యాల రూరల్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల నరేష్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఆదేశాల మేరకు ఆయన నివాసం ముందు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ



వ్యవస్థాపకుడు ఏవో హ్యూమన్ పార్టీని స్థాపించి కలకత్తాకు చెందిన ఉమేష్ చందన్ వెనర్జీని అధ్యక్షునిగా ఎన్నుకున్నారని వారితోపాటు 72 మందిని సభ్యులుగా చేర్చుకొని బ్రిటీష్ వారిని తరిమికొట్టేందుకై కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అనే నినాదంతో ముందుకు పోయి స్వాతంత్రోద్యమం వైపు ముందుకు సాగారని నెహ్రూ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీని భుజస్కందాలపై ఉంచుకొని భారత దేశంలో కాంగ్రెస్ పార్టీని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లి చివరికి పార్టీ కొరకు ప్రాణ త్యాగాలకై సిద్ధపడ్డారని కొనియాడారు. అంతేకాకుండా దేశంలో 49 సంవత్సరాలు పరిపాలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో రాబోవు పార్లమెంటు ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు అండేలా చూస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలం చేకూర్చేలా ప్రతి కార్యకర్త కంకణం బత్తుల ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో గిన్నిస్ బుక్ వరల్డ్ లో చోటు దక్కించుకున్న శిశు మందిర్ విద్యార్థిని

**భైంసా, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న డాక్టర్ శేఖర్- దివ్య



దంపతుల కూతురు సహస్ర ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ వరల్డ్ లో చోటు సంపాదించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు సహస్రను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతోపాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డి. శ్రీధర్, సభ్యులు సుదర్శన్, నూకల సురేష్, రాజ్ గంగాధర్, శివకుమార్ బచ్చువార్, పురస్తు గోపాల్ కిషన్, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. రాజేశ్వర్, గుజ్జులవార్ సాయినాథ్, ప్రధానాచార్యులు శ్రీరాముల గంగాధర్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ లో పర్యటించిన మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ గురువారం స్థానిక ఎమ్మార్ గార్డెన్స్ లో సంఘవి-రాకేష్ యాదవ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అనంతరం రామకృష్ణాపూర్ మాజీ సర్పంచ్, క్యాతనపల్లి మున్సిపాలిటీ 13వ వార్డ్ కౌన్సిలర్ జాడి శ్రీనివాస్ కొడుకు వివాహం ఇటీవలే జరిగింది, వారి కొడుకు, కోడలు సాయి కిరణ్ - షైనా నవదంపతులను ఆశీర్వదించారు. ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన క్యాతనపల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ ఎల్లబెల్లి గంటాలమ్మ-మూర్తి అత్త పార్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు, ఎలక్షన్ల తర్వాత మొదటి సారిగా రామకృష్ణాపూర్ లో పర్యటించడంతో బాల్క సుమన్ తో పాటు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, వివిధ వార్డు కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసమే ప్రజా పాలన -తహసీల్దార్ రహిమొద్దిన్

**వాంకిడి, డిసెంబర్28, సూర్య మేజర్ న్యూస్:**



అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసీల్దార్ రహి మొద్దిన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాంకిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ముండే విమలబాయి. జడ్పీటీసీ అజయ్ కుమార్. సర్పంచ్ బండే తుకారాం. పీఏఎంసీ ఛైర్మన్ పెంటు లతో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి. లబ్ధిదారుల నుంచి ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ. జడ్పీటీసీ మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల నాయకులు ముండే దీపక్, వనపర్తి సదాశివ్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభలు

**పెంబి, (డిసెంబర్ 28) సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రవేశ పెట్టిన ప్రజా పాలన గ్రామ సభలు పెంబి మండ లంలో నిర్వహిస్తూ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వేణునగర్, యాపల్ గూడా, వెంకం పోచంపాడ్, కర్ణంలొద్ది గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి 304 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీవో రత్నాకర్, జడ్పీటీసీ జానుబాయి, ఎంపీపీ కవిత గోవింద్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎస్సై రజినీకాంత్, ఏఈవో రాజ్ కుమార్, ఆయా శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కమిటీ అధ్యర్యం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెరాజు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం కేకు స్వీట్లు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి.గోపతి రాజయ్య. సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసే గొప్ప పార్టీ అని. ఈ దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేపట్టి ఇందిరమ్మ రాజ్యం స్థాపించారని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో దీకొండ శ్యామ్ గౌడ్, ఒడ్నాల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, పందిని కృష్ణ, పుల్లూరి కళ్యాణ్, సత్యాపాల్, ఎర్రవెల్లి రాజేష్, యూత్ అధ్యక్షులు రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, మహిళ నాయకురాళ్ళు సృజన రాజేశ్వరి, పుష్ప పాల్గొన్నారు.

## వైన్ షాప్ లో చోరీకి పాల్పడిన నిందితుల అరెస్టు

**కుంటాల, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**




కుంటాల మండలం కల్లూరు వైన్ షాపులో శుక్రవారం జరిగిన చోరీలో 92,800 రూపాయల మద్యాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బుధవారం రోజున కుంటాల మండల పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒక కారులో 15,640 రూపాయల మద్యం సీసాలను పట్టుకున్నారు. నిందితులను విచారించగా కల్లూరు వైన్స్ షాపులో చోరీకి పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారని కుంటాల మండల ఎస్సై హన్మండ్లు తెలిపారు. అనంతరం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**ముధోల్, డిసెంబర్ 28, సూర్య న్యూస్ మేజర్:**

మండల కేంద్రమైన ముధోల్తో పాటు వివిధ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ ల కోసం ప్రజా పాలన ద్వారా దరఖాస్తు స్వీకరణ ప్రారంభమైంది. గురువారం ముధోల్ మండలంలోని మచ్కల్, రాంటేక్ , విటోలి, విటోలితాండ లో లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆర్డీఓ కోమల్ రెడ్డి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పరిశీలించారు. అదేవిధంగా ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ సైతం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియలో పాల్గొన్నారు. లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా జనవరి 6 వరకు దరఖాస్తులు తమ గ్రామాల్లో ప్రత్యేక అధికారులకు సమర్పించుకోవచ్చని అధికారులు తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. లబ్దిదారులకు దరఖాస్తు ఫారాలను సైతం అందించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, సిడిపిఓ శ్రీమతి, ముధోల్ ఎస్సై సాయి కిరణ్, ఏపీఓ శిరీష, సర్పంచులు అశ్విని మైసాజీ, వచ్చలా బాయి, సతయ్య గౌడ్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, గోవింద్ పటేల్, అజీజ్ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు అందజేయాలి

### -సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకుకి వినతి

**ఆదిలాబాద్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



గతంలో బిఆరెస్ ప్రభుత్వం రైతులు సాగు చేసుకుంటున్న, భూమికి పట్టాలు ఇవ్వకుండ కొంత మంది రైతులకు మాత్రమే పోడుభూమి పట్టాలు ఇచ్చారు. మిగిత సగభాగం భూమిని అనర్హులైన ఇతరులకు పట్టాలు అందజేశారు. అసలు వారికి మోసం చేసి అన్యాయం చేసారని, ఆరోపిస్తూ గురువారం జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్క కు జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులను పరిశీలించి అసలు చదును చేసుకొని సాగుచేసుకున్నాటువంటి అసలు లబ్దిదారులకు పోడుభూమి పట్టాలు,అందజేయాలని కోరారు. అదేవిధంగా షెడ్యూలు తెగలు వారు ఉన్న మా ఆదిలాబాద్ జిల్లాకు గిరిజన యూనివర్సిటీని మంజూరు చేయగలరని కోరారు. 5 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశలు ఉన్నవంటి సి.సి.ఐ పరిశ్రమను పునః ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అత్యధిక సాగులో ప్రత్తి పంట ఉన్నందున టెక్స్టైల్ పార్కును ప్రారంభిచాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని తాంసి బస్టాండు దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జిని తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ ,వరకు రైల్వేలైన్ను పూర్తి చేసి దూర భారన్ని తగ్గించగలరని కోరారు. చనాఖ కోర్ట బ్యారెజీ పనులు పూర్తి చేసి రబీలో రైతులకు, సాగు నీరందించాలన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములపై గుడిసె వేసుకొని నివాసముంటున్న వారందరికి ఇంటి పట్టాలు మంజూరి ఇచ్చి అట్టి స్థలాలలో రూ.లు 5 లక్షలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిషానాఘాట్ సర్వే నంబర్ 38 సర్వే నం 170 లో పట్టాలు ఇవ్వగలరని కోరారు. అట్టి సమస్యల పై దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## తుడుందెబ్బ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా కోవ విజయ్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్:**

కుమురం భీం ఆసిఫాబాద్ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులుగా కోవ విజయ్ కుమార్ను రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు, గత 3 పర్యాయాలుగ జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యతలు నిర్వహించిన కోట్నక విజయ్ కుమార్ రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగ ప్రమోట్ చేయడంతో విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి, తుడుందెబ్బ మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులుగా పని



చేసిన యువ నాయకుడు కోవ విజయ్ కుమార్లి కి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు, ఆసిఫాబాద్ పట్టణములోనీ ప్రేమల గార్డెన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండలాల నాయకులు మరియు ఆదివాసీ 9 తెగల నాయకులు, ఆదివాసీ ప్రజ ప్రతినిదులు హాజరైనా ఈ సమావేశంలోనే ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా గేడం గోపీచంద్ నీ, ప్రధాన కార్యదర్శిగా పెందుర్ మారుతి , ఉపాధ్యక్షులుగా చాహకటి గణేష్, మడవి గుణవంత్ రావ్, శేషు, ఏర్గటి సుధాకర్, సహాయ కార్యదర్శులుగ గేడం నగేష్, గంట గోపాల్, ప్రచార కార్యదర్శి గ కొడిపే వెంకటేష్, జిల్లా సలహాదారుగా రాయి సిడాం శంకర్లి లను ఎన్నుకున్నారు , ఆదివాసీ హక్కులను సాధించే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అందుకే రాష్ట్ర, జిల్లా కమిటీలను పటిష్టంగా ఎన్నుకుని హక్కులు సాధించే వరకూ పోరాడుతామని అన్నారు. ఆదివాసీ హక్కులను సాధించే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు పటిష్ట కమిటీలు వేసి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చెసి హక్కులు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ గౌరవ అధ్యక్షులు బుర్స పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కోట్నక విజయ్ కుమార్, గుర్రాల రవీందర్, తుడుందెబ్బ పోలిట్ బ్యూరో చైర్మన్ మెస్రం మోతిరం, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పుర్క బాపురావ్, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘము నాయకులు కోట్నక ప్రవీణ్ కుమార్, రాష్ట్ర, జిల్లా మండలాల నాయకులు పాల్గొన్నారు.